




# వార్త మిత్ర

తెలుగు దినపత్రిక

బుధవారం,
డిసెంబరు 3, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# మంత్రులతో కలిసి పనిచేసే సర్పంచ్‌లుంటేనే అభివృద్ధి :సీఎం

'హాఫ్‌కో, ఫుల్‌కో ఓటు వేస్తే గ్రామాలు దెబ్బతింటాయి' -ప్రజలకు హెచ్చరిక

మన్మోహన్‌సింగ్ ఆకాంక్షలకు గుర్తింపుగా ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభం


నెహ్రూ చూపించిన ఇరిగేషన్ & విద్యా దారిని తిరిగి పట్టాలెక్కిస్తాం: ప్రభుత్వం స్పష్టం

ఖమ్మం బీడు భూముల్లో కృష్ణా-గోదావరి జలాలు చేరేలా పెండింగ్ ప్రాజెక్టులకు హామీ

'తెలంగాణను దేశంలో నంబర్‌వన్ రాష్ట్రంగా నిలబెట్టాలంటే పది ఏళ్లు అండగా ఉండండి'

యూనివర్సిటీ దేశానికే దిక్సూచిగా మారుతుందని మంత్రుల విశ్వాసం

కొత్తగూడెం సభలో సీఎం ప్రసంగం కేవలం 12 నిమిషాలకే ముగింపు



కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో జరిగిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, "మంచి ప్రభుత్వం ఉండటం ఒక్కటే చాలు కాదు, మంచి సర్పంచ్‌లు కూడా ఉండాలి" అని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి మంత్రులతో సమన్వయంగా పనిచేసే ప్రజాప్రతినిధులు అవసరమని చెప్పారు. "హాఫ్‌కో, ఫుల్‌కో ఓటు వేయొద్దు%ొ% అలా చేస్తే మీ గ్రామాలు దెబ్బతింటాయి", అని ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్రానికి మంచి పరిపాలన వచ్చిందని, అందుకే ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉచిత కరెంట్ వంటి పథకాలు అమలు అవుతున్నాయని గుర్తు చేశారు. రాజకీయ కక్షలు పక్కనబెట్టి పది సంవత్సరాలు అండగా ఉంటే తెలంగాణను దేశంలో నంబర్‌వన్‌గా నిలబెట్టగలమని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం, డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని లాంఛనంగా

(మిగతా 2వ పేజీలో)



## హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ ఆగ్రహం

8 నిజ నిర్ధారణ బృందాలు ఏర్పాటు జీడిమెట్లకు కేటీఆర్ పర్యటన

రెండు రోజుల పాటు పారిశ్రామిక వాడల్లో ప్రత్యక్ష పరిశీలన

మార్కెట్ ధర-ప్రభుత్వ ధర మధ్య భారీ వ్యత్యాసంపై బీఆర్ఎస్ దృష్టి

9,300 ఎకరాల భూముల రెగ్యులరైజేషన్ వెనుక కుంభకోణం ఆరోపణలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో టెలికాన్ఫరెన్స్ దిశానిర్దేశం

హైటెక్ సిటీలోని పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ప్రభుత్వం రూపొందించిన హిల్ట్-పి (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ)లిలిపై బీఆర్ఎస్ సరైన పోరుబాటకు సిద్ధమవుతోంది. సుమారు 5 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను తక్కువ ధరకు బదలాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ 8 నిజ నిర్ధారణ బృందాలను ఏర్పాటు చేసింది. మాజీ మంత్రులు,

(మిగతా 2వ పేజీలో)



## రోహింగ్యాలకు రెడ్‌కార్పెట్ ఎందుకు?

అక్రమ ప్రవేశంపై సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ఘాటైన ప్రశ్నలు"

'మన పేదల బతుకు బాగు చేయడంపై దృష్టి పెట్టండి' : ధర్మాసనం సూచన

రోహింగ్యాల అదుపులోకి తీసుకున్న ఘటనపై హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ

దేశంలో చొరబాటుదార్ల సమస్య తీవ్రమైందని కోర్టు ఆందోళన

'వారిని బయటకు పంపితే సమస్య ఏమిటి?' -సూటి ప్రశ్న

శరణార్థులా? అక్రమ వలసదారులా? అన్న అంశంపై స్పష్టత కోరిన సుప్రీం

రోహింగ్యాల అక్రమ ప్రవేశంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దేశంలోకి యథేచ్ఛగా చొరబడుతున్న వారికి రెడ్‌కార్పెట్ పరచాలా? అన్ని వసతులు కల్పించాలా? అంటూ ధర్మాసనం

(మిగతా 2వ పేజీలో)

## ఎస్ఐఆర్‌పై చర్చకు పట్టుబట్టిన విపక్షాలు

నినాదాలతో ఉద్రిక్తత, లోక్‌సభ పలు మార్లు వాయిదా

స్పీకర్ బిర్లా హితవు'సభ గౌరవం కాపాడండి'

ప్రశ్నోత్తరాల్లోనే గందరగోళం కొనసాగింపు

కేంద్ర వాదనలు విపక్షాలను సంతృప్తిపరచలేకపోయాయి

పార్లమెంట్ ప్రాంగణంలో విపక్ష నేతల ధర్నా

సోనియా-రాహుల్-ఖర్గే నేతృత్వంలో ప్లకార్డులతో నిరసన




న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వేపై వెంటనే చర్చించాలని విపక్షాలు పట్టుబట్టడంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాల రెండో రోజూ లోక్‌సభ కార్యకలాపాలు దాదాపు పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయి. చర్చకు తాము సిద్ధమే కానీ సమయంపై విపక్షాల ఒత్తిడి సరికాదన్న కేంద్ర ప్రభుత్వ వివరణలు విపక్షాలను ఏ మాత్రం ఒప్పించలేదు. ఉదయం 11 గంటలకు స్పీకర్ ఓం బిర్లా జార్జియా ప్రతినిధి బృందాన్ని సభలో స్వాగతించి కార్యక్రమాలు ప్రారంభించారు. వెంటనే ప్రశ్నోత్తరాల సమయంలో విపక్ష సభ్యులు తమ స్థానాల నుంచి లేచి ఎస్ఐఆర్‌పై వెంటనే చర్చించాలంటూ తీవ్ర నినాదాలు చేశారు. ఆందోళనల నడుమ మంత్రులు లిఖితపూర్వక ప్రశ్నలకు

(మిగతా 2వ పేజీలో)



## ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారు

సిఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



## బీమా సొమ్ము కోసం సొంత అన్నను హత్య చేసిన తమ్ముడు

కరీంనగర్‌లో దారుణం..

టిప్పర్‌తో ఢీకొట్టి ప్రమాదంగా చిత్రీకరించిన తమ్ముడు

వెంకటేశ్ హత్యకు కుట్ర ప్రణాళికను ఫోన్‌లో వీడియో తీసిన నిందితులు

## కొత్త డీసీసీలకు 6 నెలల ప్రొబేషనరీ పీరియడ్

అసంతృప్తులను, సీనియర్లను స్వయంగా కలుసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచన



సంక్షేమ-అభివృద్ధి ప్రణాళికలను ప్రతి ఇంటికీ చేర్చాలని ఆదేశం

కేంద్రంపై ఘాటు వ్యాఖ్యలు'

'నర దిష్టి' వ్యాఖ్యలకు పవన్ కల్యాణ్

## వెంటనే క్షమాపణలు చెప్పాలి

తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్



హైదరాబాద్ డిసెంబర్ 2 : బీఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'నర దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణలో రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రతిపక్ష నేతలతో పాటు కాంగ్రెస్ మంత్రులు మూకుమ్మడిగా దాడికి దిగారు. తాజాగా తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా పవన్ కల్యాణ్‌కి వార్నింగ్ ఇచ్చాడు. 'నర దిష్టి' అంశంలో పవన్ కల్యాణ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని తెలంగాణ ప్రజలను అవమానిస్తే ఊరుకోమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలను అవమానించే విధంగా చేసిన 'నర దిష్టి' వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆయన వెంటనే క్షమాపణలు చెప్తే, తెలంగాణలో ఆయన సినిమాలు కనీసం ఒకటి రెండు రోజులైన ఆడే అవకాశం ఉంటుంది. లేదంటే,

(మిగతా 2వ పేజీలో)

# కొలెస్ట్రాల్ తగ్గాలన్న.. ఫిట్నెస్ గా ఉండాలన్న.. మజిల్స్ పెంచాలన్న కేరాఫ్ హయత్‌నగర్ బాడీ ఫ్యాక్టరీ

**ఆరోగ్యం అన్నిటికంటే గొప్ప సంపద**

**క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి**

**ఫిట్నెస్ ట్రైనర్ కొండల్ యాదవ్**





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : జిమ్ అంటే నేటి యువతకు ఫ్యాషన్ వారు లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ప్రణాళిక ప్రకారం వ్యాయామం చేయడం, మజిల్స్ పెంచడం, సిక్స్ ప్యాక్, వంటి శరీర ఆకృతిని కోరుకుంటారు, 40 నుంచి 60 సంవత్సరాల వారికి శక్తి స్థాయిలు పెరగడానికి, వ్యాధుల నియంత్రణ డయాబెటిస్ వంటి వ్యాధుల నియంత్రణకు వారు ఉపయోగిస్తారు, మానసిక ఒత్తిడిని తగ్గించుకునే ఆరోగ్య కేంద్రం గా భావిస్తారు, మహిళలు బరువు తగ్గడానికి, కొలెస్ట్రాల్ తగ్గడానికి ఆత్మవిశ్వాసం పెంచుకోవడానికి నాజుకైన శరీరాన్ని సొంతం చేసుకోవడానికి మహిళలు ఇష్టపడతారు, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, జిమ్ వెళ్లడం వల్ల బరువు తగ్గడం, గుండె ఆరోగ్యం మెరుగుపడటం, కండరాలు పెరగడం, ఆత్మవిశ్వాసం పెరగడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది ఆరోగ్యం పై అవగాహన పెంచుకున్న ప్రజలు హయత్ నగర్ బాడీ ఫ్యాక్టరీ వైపు చూస్తున్నారు ఏదేమైనా ఆరోగ్యమే మహాభాగ్యం...




## బిల్లులు అడిగినందుకు సర్పంచులను జైలుపాలు చేసిన కాంగ్రెస్ సర్కారు



సిద్దిపేట : గ్రామాల్లో పెండింగ్ బిల్లులు ఏవి మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం. కాంగ్రెస్ పాలనలో పారిశుధ్యం పడకేసింది సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ లోకి వలసల వెల్లువ కాంగ్రెస్, బీఎస్పీ ఖాళీ. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తు చిత్తుగా ఓడించాలి. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ అభివృద్ధి పాలనను కోరుకుంటూ సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కుకునూరుపల్లి, గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల కీలక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గజ్వేల్ లో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హరీష్ రావు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ. అవ్వ తాతలకు నెలకు 4000 పెన్షన్ ఇస్తామని బాండ్లు రాసిచ్చి, అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపారు. రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.. యాసంగి రైతుబంధు పడలేదు,2 లక్షల రుణమాఫీ సగం మందికి కూడా పూర్తి కాలేదు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను గోస పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆర్భాటంగా ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయింది. ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా? కొత్తవి దేవుడెరుగు, ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా నెలల తరబడి పెండింగ్ లో పెట్టి పేదల పెళ్లిళ్లకు సాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. గతంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఆపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. బిల్లులు ఇవ్వాలని అడిగిన పాపానికి సర్పంచులను జైలు పాలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. సర్పంచుల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకుండా, ప్రత్యేక అధికారుల పాలన తెచ్చి గ్రామాలను ఆగం చేశారు. గ్రామాల్లో ఖర్చులు భరించలేక పంచాయతీ కార్యదర్శులు లీవులు పెట్టి వెళ్ళిపోయే పరిస్థితి వచ్చింది. కనీసం స్ట్రీట్ లైట్స్ నిర్వహణ లేక గ్రామాలు చీకటిమయం అయిపోయాయి. పారిశుధ్యం పడకేసి విషజ్వరాలు విజృంభిస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలి, చిత్తు చిత్తుగా ఓడించాలి. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, మళ్ళీ మనకు మంచి రోజులు వస్తాయి, అందరి కష్టాలు తీరుతాయి. మాజీ ఎఫ్.డి.సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దేవి రవీందర్, గ్రామ అధ్యక్షుడు ఎక్కడ దేవి శ్రీశైలం ఆధ్వర్యంలో.. కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామం కాంగ్రెస్ నుండి మాజీ ఉప సర్పంచ్ గుర్రం మహేందర్, కమ్మరి రవి, బీఎస్పీ మండల్ ప్రెసిడెంట్ బక్కోళ్ల కర్ణాకర్, విలేజ్ ప్రెసిడెంట్ ఎడబాట్ల రాజు, గుర్రం పరశురాములు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ పెర్క రంగస్వామి, రాగం అనిల్, రసం కార్తీక్ తదితరులు చేరారు. గజ్వేల్ మండలం, దాతర్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి తలారి స్వాతి స్వామి, అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, తోట గోపాలకృష్ణ, గూడూరు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సుమన్, తలారి సత్యనారాయణ, తలారి సాయిబాబా ఆధ్వర్యంలో.. జూపల్లి మధు, వనం నరేష్, కంటే ప్రశాంత్, దు బ్బల రమేష్, దుబ్బల రాజు, దుబ్బల సిద్ధూ, జూపల్లి కృష్ణ తదితరులు చేరారు. జగ దేవ్‌పూర్ మండలం బండతిమ్మాపూర్ గ్రామానికి చెందిన కీసరీ నరసింహ మరియు తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి, నాయకులు పార్టీలో చేరారు. కాంగ్రెస్, బీఎస్పీల నుండి వచ్చిన నాయకులకు పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని హరీష్ రావు సూచించారు.

### ఎస్ఐఆర్‌పై చర్చకు పట్టుబట్టిన విపక్షాలు

సమాధానాలు ఇచ్చినా, విపక్ష నినాదాలు మాత్రం ఆగలేదు. ఇది గమనించిన స్పీకర్ బిర్లా అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్యంలో అభిప్రాయ భేదాలు సహ జమే కానీ సభ గౌరవాన్ని దెబ్బతీసే ప్రవర్తన అనర్హమని హెచ్చరించారు. "ప్రతి సభ్యునికి మాట్లాడే అవకాశం ఇస్తాం. అప్పటివరకు సభ ప్రమాణాలను కాపాడండి" అని సూచించారు. అయినా పరిస్థితి మారకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గం టలకు వాయిదా వేశారు. తిరిగి మొదలైన అనంతరం 10 నిమిషాలకే మళ్లీ నినా దాలు పెరగడంతో 2 గంటలకు మరోసారి వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభ మైన ప్పటికీ విపక్ష ఆందోళన ఆగకపోవడంతో సభాధ్యక్షుడి స్థానం లో ఉన్న దిలీప్ సైకియా, ప్రభుత్వం చర్చకు సిద్ధమని వివరించినా పరిస్థితి అదు పులోకి రాలేదు. చివరకు సభ బుధవారానికి వాయిదా పడింది. ఇక సభ వెలుపల కూడా ఆందోళనలు ఉధృత మయ్యాయి. ఎస్ఐఆర్‌తో పాటు ఎన్నికల సంస్కరణలపై చర్చకు ప్రభుత్వం సమ్మతి తెలపకపోవడాన్ని నిరసిస్తూ విపక్ష ఎంపీలు పార్లమెంట్ ప్రాంగణంలో ధర్నా చేపట్టారు. 'ఎస్ఐఆర్ అంటే ఓట్ల చోరీ', 'వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీల ఓట్లు తొలగిం చారు' వంటి ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ నిరసనలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీతో పాటు పలు విపక్ష నేతలు పాల్గొన్నారు. "పార్లమెంట్ ప్రజలదని మోదీ అంటారు. కానీ ప్రజల సమస్యలపై చర్చ కోరితే తప్పిం చుకుంటున్నారు" అని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఓటింగ్ హక్కుల కంటే పెద్ద ప్రజాస్వామ్య సమస్య లేదని కూడా ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. డీఎంకే నేత కనిమొళి, టీఆర్ బాలు, సీపీఎం నేత బ్రిట్టాస్ తదితరులు కూడా ధర్నాలో పాల్గొన్నారు.

### ఇండిగోకు జీఎస్టీ షాక్.. 117 కోట్ల భారీ జరిమానా

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌కు జీఎస్టీ విభాగం నుంచి భారీ షాక్ తగిలింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (%×ుజ%) నిబంధనలకు సంబంధించి కొచ్చి సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ రూ. 117.52 కోట్ల జరిమానా విధించింది. ఈ మేరకు మంగళవారం కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమా చారం అందించింది. 2018-19, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కంపెనీ క్లెయిమ్ చేసిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను జీఎస్టీ అధికారులు తిరస్కరించారు. ఈ నేపథ్యంలోనే రూ. 1,17,52,86,402 జరిమానాతో పాటు డిమాండ్ ఆర్డర్ జారీ చేసినట్లు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ తన ఫైలింగ్‌లో పేర్కొంది. అయితే, అధికారుల ఆదేశాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, దీనిపై న్యాయపరంగా తమకు గెలిచే అవకాశాలు బలంగా ఉన్నాయని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. పన్ను ని పుణుల సలహాతో ఈ ఆదేశాలను ఉన్నత అధికారిక ఫోరంలో సవాలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ జరిమానా ప్రభావం కంపెనీ ఆర్థిక వ్యవహారాలు, కార్యక లాపాలపై పెద్దగా ఉండబోదని కూడా వివరించింది.

## కొత్త డీసీసీలకు 6 నెలల ప్రొబేషనరీ పీరియడ్

హైదరాబాద్: రాజకీయాల్లో ఒకరిపై ఒకరు అడ్డంకులు సృష్టించుకోవడం సహజమని, ఫుట్‌బాల్ ఆటలో కాళ్లతో తన్నడం ఎలాగో రాజకీయాల్లో 'కాళ్లలో కట్టెలు పెట్టడం' కూడా గేమ్ రూల్‌లో భాగమేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. "నా కాళ్లలో కూడా కట్టెలు పెట్టారు, నేలకూలిపోయినా నన్నెవరూ లేపరుబీ రాజకీయాల్లో మనమే లేవాలి" అని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో కొత్తగా నియమితులైన డీసీసీ అధ్యక్షులను అభినందిస్తూ వారికి రేవంత్ దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల చరిత్ర నిలకడగా ఉండటానికి కారణం అంతర్గత స్వేచ్ఛేనని, అదే లేకపోతే జనతా పార్టీల మాదిరిగా ఆవిరైపోయేదని ఆయన అన్నారు. రేవంత్ మాట్లాడుతూ, "డీసీసీ అధ్యక్షుడి పదవి మంత్రి లేదా సీఎంగా కావడం కంటే కష్టం. ఈ పదవిలో వయస్సు ముఖ్యం కాదుబీ సమయస్ఫూర్తి, అందరితో కలిసి నడిపించే శక్తి ముఖ్యం" అన్నారు. సమాజంలో ఉన్న దేవుళ్లెంతైతే, కాంగ్రెస్‌లో అంతే రకాల మనస్తత్వాలుంటాయని, అందరిని ఒకే అభిప్రాయానికి తేర్చటం సాధ్యం కాకపోయినా, అసంతృప్తులతో మీరు స్వయంగా మాట్లాడాలని సూచించారు. కొత్త డీసీసీ అధ్యక్షులకు ఆరు నెలల ప్రొబేషనరీ పీరియడ్ ఇస్తున్నామని, ప్రతి నెలా పనితీరును సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని రేవంత్ స్పష్టం చేశారు. "వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలంటే మీ పాత్ర అత్యంత కీలకం" అని ప్రత్యేకంగా సూచించారు. రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధిని ప్రభుత్వం వేగంగా ముందుకు తీసుకెళ్తోందని, ఈ సమాచారాన్ని ప్రతి ఇంటికీ చేర్చడం డీసీసీ అధ్యక్షుల కర్తవ్యమని తెలిపారు. పెళ్లిళ్లు, మరణాలు, కార్యక్రమాలుుఎక్కడైనా నాడు-నేటి పాలనను చర్చలో పెట్టాలని సూచించారు. మహిళలకు ప్రభుత్వం అందించే చీరల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఒక మహిళ కూడా 'చీర రాలేదు' అనకుండా చూడాలని ఆదేశించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లపై ఎఫ్ఐఆర్‌లను పెట్టడాన్ని ఖండిస్తూ, "మోదీ, అమిత్‌షాలకు భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరు. గాంధీ కుటుంబాన్ని ఇబ్బంది పెడితే దేశాన్నే ఇబ్బంది పెట్టినట్టే" అని రేవంత్ మండిపడ్డారు. "తెలంగాణకు రావాల్సిన నిధులను కేంద్రం ఇవ్వకపోతే పదిసార్లు అడుగుతాంబీ అయినా ఇవ్వకపోతే నేలమట్టం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ మీనాక్షి, 2028 ఎన్నికలను కాంగ్రెస్‌కు పరీక్షగా పేర్కొంటూ, "ఈ పరీక్షలో పాస్ అయితేనే 2029లో రాహుల్‌ను ప్రధానిగా చేయగలుగుతాం" అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం లక్ష్యంగా పనిచేయాలని డీసీసీ అధ్యక్షులకు సూచించారు. ఇంతలో రేవంత్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి అయ్యేలోపు కొంతమందిని గదిలో వేసి కట్టెతో కొట్టాలని అనిపించేది. కానీ శక్తిని అలసిపోవడంలో వృథా పెట్టడం కంటే ప్రజాసేవ చేయడమే మంచిదని నిర్ణయించుకున్నా" అని అన్నారు.

### హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ ఆగ్రహం



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యులుగా ఉండే ఈ బృందాలు డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీలో పేర్కొన్న 22 పారిశ్రామిక వాడల్లో పర్యటించనున్నాయి. కేటీఆర్ నేతృత్వంలోని బృందం బుధవారం జీడిమెట్ల పారిశ్రామిక వాడను సందర్శిస్తుంది. టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ మాట్లాడుతూ, "మార్కెట్ ధర%–%ప్రభుత్వ నిర్ణయించిన ధరల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. దాన్ని ప్రజల ముందుకు తెచ్చాలి. 9,300 ఎకరాలను కేవలం %ా=ా% రేటు 30%కే రెగ్యులరైజ్ చేస్తూ ?5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకునే కుట్ర జరుగుతోంది" అని ఆరోపించారు. భూములు ప్రజోపయోగ కార్యక్రమాలకు ఉపయోగపడాల్సిన సందర్భంలో, వాటిని అత్యంత చౌకగా పారిశ్రామిక వేత్తలకు ఎందుకు ఇస్తున్నారో బృందాలు సందర్శనల్లో ప్రజలకు వివరించాలని కేటీఆర్ సూచించారు.

### 'నర దిష్టి' వ్యాఖ్యలకు పవన్‌కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నాను, తెలంగాణలో ఆయన సినిమాలు ఆడనివ్వం అంటూ కోమటిరెడ్డి వార్నింగ్ ఇచ్చారు.. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.కాగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల గోదావరి జిల్లాల పర్యటనలో మాట్లాడుతూ.. గోదావరి జిల్లాల పచ్చదనం వల్లే రాష్ట్రం విడిపోయింది అని, తెలంగాణ నాయకుల దిష్టి తాకడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయి అని వ్యాఖ్యలు చేశాడు. అయితే ఈ వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే దీనిపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కౌంటర్ ఇవ్వగా తాజాగా కాంగ్రెస్ నేతలు స్పందిస్తున్నారు.

## ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారు

### సిఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్ డిసెంబర్ 2 : తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీకి నిధులు ఇవ్వకపోతే.. బిజెపిని భూస్థాపితం చేస్తామని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజమే రేవంత్ రెడ్డి సర్కార్‌ను భూస్థాపితం చేస్తుందని అన్నారు. ఇప్పటివరకూ కేంద్రం ఏ సిటీకి నిధులు ఆపలేదని తెలిపారు. ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారని ప్రశ్నించారు. ఇక నేషనల్ హెరాల్డ్ కేసు గురించి రామ చందర్‌రావు మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ భూముల లెక్కలు ఎవరికీ తెలియదని, సుప్రీం కోర్టు తీర్పు ద్వారానే ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చిందని అన్నారు. డిజిటల్ ఇండియాలో అనేక మార్పులు జరుగుతాయని తెలిపారు. సంచార్ సాథీ కూడా డిజిటల్ ఇండియాలో భాగమే అని.. ఏ యాప్ తెచ్చినా అది ప్రజల సంక్షేమం కోసమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్.. బిజెపిపై తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

### బీమా సొమ్ము కోసం సొంత అన్నను హత్య చేసిన తమ్ముడు

**కరీంనగర్‌లో దారుణం.. టిప్పర్‌తో ఢీకొట్టి ప్రమాదంగా చిత్రీకరించిన తమ్ముడు**

**వెంకటేశ్ హత్యకు కుట్ర ప్రణాళికను ఫోన్‌లో వీడియో తీసిన నిందితులు**

కరీంనగర్ జిల్లాలో ఒక విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది. బీమా సొమ్ము కోసం సొంత అన్ననే తమ్ముడు హత్య చేసిన ఘటన కలకలం రేపింది. రామడుగు మండల కేంద్రంలో ఈ దారుణం జరిగింది. వివరాల్లోకి వెళితే, గత నెల 29న రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి వెంకటేశ్ టిప్పర్ ఢీకొని మృతి చెందాడు. అయితే, ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా అంతా భావించారు. మట్టి తరలిస్తున్న టిప్పర్ బ్రేక్ డౌన్ కావడంతో వెంకటేశ్ టిప్పర్ ముందు భాగంలో మరమ్మతులు చేస్తుండగా, అతని తమ్ముడు నరేశ్ టిప్పర్‌ను స్టార్ట్ చేసి ముందుకు పోనిచ్చాడు. ఈ ఘటనలో వెంకటేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా నిందితుడి ప్రవర్తనపై అనుమానం వచ్చి లోతుగా విచారణ జరిపారు. వెంకటేశ్ హత్యకు సంబంధించిన కుట్ర ప్రణాళికను నిందితులు ఫోన్‌లో వీడియో తీశారు. ఆ వీడియో లభ్యమవడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మృతుడు వెంకటేశ్ పేరు మీద రెండు నెలల్లోనే 10 కంపెనీలలో రూ.4.14 కోట్ల విలువైన బీమా పాలసీలను నరేశ్ తీసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. బీమా సొమ్ము కోసమే ఈ హత్య జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.

### కేబినెట్ ప్రక్షాళన

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉంది.ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబును కీలకమైన హోంమంత్రిత్వ శాఖకు మార్చడంతో పాటు, రాష్ట్ర పీసీసీ చీఫ్ బాధ్యతలను కూడా అప్పగించే ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లు సమాచారం.ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన టీమ్‌ను మరింత బలోపేతం చేసుకోవాలని, వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాజిక, ప్రాంతీయ సమతుల్యతను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పులపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## రోహింగ్యాలకు రెడ్‌కార్పెట్ ఎందుకు?

ఘాటుగా ప్రశ్నించింది. చట్టపరమైన అనుమతి లేని వారంతా చొరబాటుదారులేనని స్పష్టంచేసింది. "మన సొంత పౌరులు పేదరికంలో ఉన్నప్పుడు పరాయి వారిని ఎందుకు భరించాలి?" అని వ్యాఖ్యానించింది. మానవ హక్కుల కార్యకర్త రీటా మన్‌చందా దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై మంగళవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ ధర్మాసనం విచారణ జరిపింది. మేలో ఢిల్లీలో కొందరు రోహింగ్యాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, ఆ తర్వాత వారి జాడ కనబడలేదని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, అక్రమ వలసల సమస్య దేశానికి తీవ్రమైందని ఆందోళన వ్యక్తం చేసింది. "సరిహద్దులు దాటి సొరంగాలు, కంచెలు ఛేదించి అక్రమంగా ప్రవేశిస్తున్నారు. ఇక్కడికి వచ్చారని అన్నీ వసతులు కల్పించాలా? వారిని బయటికి పంపిస్తే సమస్య ఏమిటి?" అని ధర్మాసనం ప్రశ్నించింది. "మన పౌరుల సంక్షేమాన్ని ముందుగా చూడాలి. అక్రమంగా వచ్చినవారిపై థర్డ్ డిగ్రీ చర్యలు తీసుకోమని మేము చెప్పడం లేదు" అని స్పష్టం చేసింది. కేంద్రం తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, పిటిషనర్‌కు అర్హత లేదని వాదించారు. అదుపులో ఉన్న రోహింగ్యాలెవరూ కోర్టును ఆశ్రయించలేదని చెప్పారు. కేసును డిసెంబర్ 16కు వాయిదా వేసింది. ఇదిలావుంటే, ఈ ఏడాది జూలైలో జరిగిన మరో విచారణలో సుప్రీంకోర్టు, రోహింగ్యాలు శరణార్థులా? లేక అక్రమ వలసదారులా? అనేది మొదట తేల్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. శరణార్థులైతే రక్షణలు, ప్రయోజనాలు పరిశీలించవచ్చునిబీ అక్రమ వలసదారులైతే చట్ట ప్రకారం దేశం నుంచి పంపవచ్చని స్పష్టం చేసింది.

# జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం.

## సాయి జీనియస్ హై స్కూల్, కోరుట్ల







కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 2కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 2న నిర్వహించే జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం ఈ సంవత్సరం కూడా సార్థకంగా జరిగింది. 1994లో జరిగిన భోపాల్ గ్యాస్ విపత్తులో ప్రాణాలు కోల్పోయిన నిరపరాధులకు అంకితం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీ చౌకి రమేష్, మాట్లాడుతూ పారిశ్రామిక విపత్తులు, మానవ నిర్లక్ష్యం వల్ల ఏర్పడే కాలుష్యం, పర్యావరణంపై వాటి తీవ్రమైన ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గాలి, నీరు, నేల వంటి వివిధ రకాల కాలుష్యాలను నియంత్రించాల్సిన అవసరం, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాల్సిన బాధ్యత గురించి వివరించారు.కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు కాలుష్య నియంత్రణపై వ్యాసరచన పోటీ నిర్వహించగా, విజేతలకు స్కూల్ యాజమాన్యం బహుమతులను అందజేసింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఈ నెల 6న బాల ప్రతిభ కళోత్సవ్

## -రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలు -

మందమర్రి డిసెంబర్ 2 : వార్త మిర్రర్ ప్రతినిధి

టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో పట్టణం లోని సీఈఆర్ క్లబ్ లో ఈ నెల 6 న బాలప్రతిభ కళోత్సవ్-2025 రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు సునార్కర్ రాంబాబు కోరారు. ఈ మేరకు కార్యక్రమం పోస్టర్లను పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారులు యండి మునీర్ స్మారకంగా నిర్వహించనున్న పోటీలు ఈ నెల 6న ఉదయం 10 గం,, నుండి సాయంత్రం 5 గం,, వరకు నిర్వహించడం జరుగుతుందని అనంతరం బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని, పూర్తి వివరాల కోసం 9908967967 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సలహాదారులు మద్ది వేణుగోపాల్ గౌడ్, కార్యక్రమం ఇంచార్జి ముదారపు శేఖర్, ఎండి హుస్సేన్ లు పాల్గొన్నారు.

## ప్రజల క్షేమం కై ఆర్ ఎస్ కె సేవలను కొనసాగిస్తాం.! ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

### విద్య, ఉపాధి, వ్యవసాయ, అభివృద్ధికి కృషి చేస్తా- ర్యాకల సంతోష శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తాజ్ పూర్ గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్న అభివృద్ధి కోసం కృషి. మా వారి (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ నుంచి నిరుపేదలకు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కై, మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్న మా ఫౌండేషన్ నుంచి, మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం. గ్రామ రహదారులు, పరిశుభ్రత పచ్చదనంకై, గ్రామ అభివృద్ధికై కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు, నా వెంట నడిచి గ్రామ అభివృద్ధికి మీరందరూ కృషి చేయాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు



## జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ యాదవ్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోరా?డే ను మంగళవారం శేరిలింగంపల్లి సర్కిల్ ఆఫీసు లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను శాలువాతో సత్కరించి అభినందన లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు లవ కుమార్, ఐ ఎన్ టి సి శేర్లింగంపల్లి జోన్ నాయకులు అజారుద్దీన్ నాయక్,యాదయ్య, సంతోష్,పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



## సంస్థాన్ మండల కేంద్రంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ కు ఆహ్వాన పత్రాన్ని అందించిన అయ్యప్ప స్వాములు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అయ్యప్ప సన్నిధానంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ కు మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరికి ఆహ్వాన కరపత్రాన్ని అందించిన అయ్యప్ప గురు స్వాములు, ఈ కార్యక్రమంలో తెలంగాణ బిక్షం స్వామి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం, శ్రీరాములు నరసింహ, వెంకటేష్ స్వామి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని వినియోగించుకోవాలి.

## జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి.





కోరుట్ల,వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 2జగిత్యాల మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో కుటుంబ నియంత్రణ శిబిరం డిసెంబర్ 1నుండి వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఈ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు మంగళవారం పి హెచ్ సి ఐలాపూర్ లో ఆశా డే సమావేశం తెలిపారు.గర్భిణీ మహిళల కు సేవలు ఏవిధంగా అందుతున్నాయని,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు.గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశవర్కర్,ఏ ఎన్ ఎం ,సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. పురుషులకు మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు.ఆశా డే సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సమీనా సూపర్వైసర్ ధనుంజయ్, నాగభూషన్ ఫార్మాసిస్ట్ ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# వరిపంటలో కేజీ వీల్స్ తో దమ్ము చేయొద్దు

## -మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి-



మందమర్రి డిసెంబర్ 2: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలం లోని రైతులు యాసంగి వరి పొలాల్లో దమ్ము చేయుటకు ట్రాక్టర్ ద్వారా నడిచే కేజీ వీల్స్ ఉపయోగించ వద్దని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి కోరారు. మండలం లోని సారంగపల్లి పంచాయతీ పరిధి లోని స%శీ%ద్రోన్ పల్లి గ్రామ రైతులకు మంగళవారం వరిపంటలో దమ్ము చేయు విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ వీల్స్ వాడటం ద్వార ఒకటిన్నర అడుగు వరకు భూమి పై పొర పెకిలించబడి భూమికి అందించిన నీరు, పంటకు అందించే ఎరువులు ఎక్కువ లోతులోకి వెళ్లడంతో పంటకు అందుబాటులోకి రాక భూమిలో నిలువ ఉండి నేల చౌడుబారుతుందని, మురుగు నీటి వసతి సరిగా లేక పంటలకు దిగుబడుల రూపంలో నష్ట%శీ% వాటిల్లు తుందన్నారు. అదేవిధంగా ట్రాక్టర్ ద్వారా లాగు రోటవేటర్ ఉపయోగించి వరి పోలాల్లో దమ్ము చేయడం ద్వారా కేవలము 6 నుంచి 9 ఇంచుల భూమి పై పొర మాత్రమే గుల్లగా మారి సరైన వేరు వ్యవస్థ ఏర్పడటమే కాకుండా సమర్థ నీటి, పోషకాల వినియోగము జరిగి భూమి చౌడుబారుట నుండి కాపాడుకొనవచ్చునని, అంతే కాకుండా గత పంట అవశేషాలను రోటవేటర్ యంత్రంనకు ఉన్న బ్లేడ్ల ద్వారా కత్తిరించబడి భూమిలో కలిపి వేయబడి భూమి పాటుగా మారుతుందని తద్వారా పంటలలో అధిక దిగుబడులను పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ బహిరంగ సభను విజయ వంతం చేయాలి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్-




మందమర్రి డిసెంబర్ 2: వార్త మిర్రర్ ప్రతినిధి

సిపిఐ శత జయంతిఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 26 న రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహించనున్న భారీ బహిరంగసభ ను విజయవంతం చేయాలనిసిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కోరారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహిరంగ సభ కు ముందు పట్టణంలో బారి ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని పార్టీ ప్రజా సంఘాల శ్రేణులు,నాయకులు, కార్మికులు, కర్షకులు, పార్టీ సానుభూతి పరులు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని కోరారు.ఈ సభకు రాష్ట్ర, జిల్లానాయకులు హాజరవుతున్నారని ఆయన వివరించారు. ఆర్కెపి ఓసి ఫేజ్ 2 ప్రాజెక్ట్ పై సింగరేణి యాజ మాన్యం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుంద ని, ఈ ప్రాజెక్టుతో పట్టణ ప్రజలకు, కాలనీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రాజెక్టును అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఓసి వలన ఆర్కే ఫోర్ గడ్డ ప్రాంతవాసులు దుమ్ము ధూళి కాలుష్యంతో ఇబ్బందులు పడ్డారని, ఓసి బ్లాస్టింగ్ తో ఇండ్లు పగుళ్ళు తేలి కూలి పోయాయని, అనారోగ్యాలకు గురై కొందరు మృత్యువాత పడ్డారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఆర్కే ఫోర్ గడ్డ వాసులకు నష్టపరిహారం అందించి పునరావాసం కల్పించాలని, అంతే కాకుండా ఓసీ లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య ,సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,జిల్లా సమితి సభ్యులు కూడా మిట్టపల్లి పౌలు, వనం సత్య నారాయణ, కాదండి సాంబ య్య, నక్క వెంకటస్వామి, ఎగుడ మొండి, నాయకులు, ఈరవేణి రవీందర్, మామిడా ల సత్యనారాయణ, బోయ పోతుల కొమురయ్య, తోకల రాజన్న, మురళి లు పాల్గొన్నారు

# రాజ్యాంగానికి విరుద్ధంగా ఓటు హక్కు ను అమ్ముకోవద్దు

**నేటి యువత రాబోయే భావితరాలకు ఆదర్శంగా ఓటు హక్కు ను వినియోగించు కుందాం**

**మచ్చలేని నాయకున్ని ఎన్నుకుందాం గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం**

**ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త లక్ష్మీ నరసింహ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యానాల రామ్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 02( వార్త మిర్రర్)

మునుగోడు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త లక్ష్మి నరసింహ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యానాల రాంరెడ్డి మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలాంటి అని గ్రామీణ ప్రాంతాలలో గ్రామ మొట్ట మొదటి ప్రథమ పౌరునిగా గ్రామ సర్పంచ్ ఉంటారు అని వారు అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సర్పంచ్ ఎలక్షన్లో నీతి నిజాయితీ వంతమైన నాయకున్ని ఎన్నుకోవాలని. గెలిచిన అభ్యర్థులు గ్రామీణ ప్రాంతాలలో ఏర్పడే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయాలి అని అప్పుడే మన గ్రామంలో మన ప్రాంతాలలో సమస్యలను గుర్తించి గ్రామం పై పట్టున్న వ్యక్తిగా గుర్తించగలుగుతారు.అని ఆయన అన్నారు.నేటి యువత మద్యం డబ్బు ఇతర వ్యసనాలకు బానిస కాకుండా తమ యొక్క ఓటును నీతి నిజాయితీగా ఉండే వ్యక్తికి ఓటు వేసి గెలిపించుకోవాలి అని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో అనేక సమస్యల పైన అనునిత్యం అధ్యయనం చేస్తూ విద్యార్థులకు పాఠశాల బోధన వైద్యశాల మహిళా సంఘాల కృషి రవాణా సౌకర్యాలు అనునిత్యం పరిష్కరించే ప్రయత్నం చేసే వ్యక్తి గ్రామానికి సర్పంచిగా కావాలి అని కేవలం ఓట్ల కోసం తన యొక్క పదవి కాంక్షతో ముందుకొచ్చి సర్పంచి పేర్లతో డబ్బులు దండు కోవాలని చూస్తున్న వ్యక్తులను కచ్చితంగా గుర్తించి పక్కన పెట్టాలని తెలిపారు.రేపటి తరానికి భవిష్యత్తు కోసం ప్రయత్నం చేసే నాయకులు కావాలి అని గుళ్ళ పేర్లతో నిర్మాణాల పేరుతో కమిటీల పేర్లతో ఎంతోమంది ముందుకు వస్తూ వాగ్దానాలు చేస్తున్నారు. కానీ అలాంటి వ్యక్తులు గెలిచిన అనంతరం ప్రజలను ప్రజాస్వామ్యాన్ని పట్టించుకోకుండా తన స్వప్రయోజనాల కోసం ప్రయత్నం కొనసాగిస్తారు అని అలాంటి వ్యక్తులకు ఓటు వేసిన వృధా అవుతుందని వారు తెలియజేశారు.ఆర్థిక సమానత్వం స్వేచ్ఛ తో గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా వీధిలైట్లు మురికి కాలువలు రోడ్లు పరిపాలన విధానాన్ని సక్రమంగా నడిపించే విధానంతో ఉండే వ్యక్తులను గెలిపించుకుందాం.అని ఒక్కరోజు డబ్బులు తీసుకొని ఓటు వేసినంత మాత్రాన మీ సమస్యలు పరిష్కారం కావు అని మీ బాధను తీర్చే ప్రశ్నించే తత్వం ఉన్న వ్యక్తిని గెలిపించాలని,అప్పుడే మనం మన యొక్క శ్రమ కు తగ్గ ఫలితం దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అనేక గ్రామాలలో త్రాగునీటి సాగునీటి సమస్యలతో సతమతమవు తున్న ఎంతోమంది ఉన్నప్పటికీ ఆయా గ్రామాలలో అధికారులు స్వచ్ఛంద కార్యకర్తలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. రాజకీయ లావాదేవీల కోసం వ్యక్తిగత ప్రయో జనాల కోసం పనిచేసే నాయకులను ఎప్పటికప్పుడు పసిగ డుతూ నమ్ముకున్న ఆశయం కోసం పనిచేయాలని తెలిపారు.

# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ



మందమర్రి డిసెంబర్ 2: వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో బాగంగా మూడవ విడత జరుగనున్న గ్రామ పంచా యతీ ఎన్నికలకు సంబంధించి మండలంలో అదికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మూడవ విడత జరుగనున్న ఎన్నికల్లో బాగంగా నేటి నుండి నామినేషన్ల స్వీకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.మండల వ్యాప్తం గా 10 గ్రామ పంచాయతీలుం డగా 3 క్లస్టర్లు ఏర్పాటు చేసి నామినేషన్లు స్వీకరించనున్నా రు.అందుగలపేట క్లస్టర్లో అందుగులపేట, పులిమడుగు, బొక్కలగుట్ట స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు, సారంగపల్లి క్లస్టర్లో సారంగపల్లి, శంకర్ పల్లి, చిర్రకుంట స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు, పొన్నారం క్లస్టర్ లో పొన్నారం, వెంకటాపూర్, ఆదిల్ పేట్, మామిడిగట్టు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఈ నెల 3 నుండి 5 వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు క్లస్టర్ కేంద్రాల్లోని గ్రామపంచాయతీ కార్యాల యాల్లో నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈ మేరకు మండలంలోని అన్ని క్లస్టర్ కేంద్రాల్లో ఎన్నికలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు పూర్తి చేసి, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం..

## దంపతులు మసనం శ్రీను సంగీత

## భక్తి పాటలతో మారుమోగిన అయ్యప్ప పడిపూజ ప్రాంగణం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 02

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మార్కండేయ నగరానికి చెందిన మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మసనం శ్రీను కత్తి స్వామి అయ్యప్ప మాల ధరించి 2వ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వారి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.చౌటుప్పల్మండలాల్లోని వివిధ గ్రామాల అయ్యప్పలు అధిక సంఖ్యలో తరలివచ్చి పడిపూజలో పాల్గొన్నారు. స్వామియే శరణమయ్యప్ప శరణు ఘోషతో ప్రాంతమంతా మార్మోగింది. అయ్యప్ప స్వాములు ఆలపించిన గీతాలతో భక్తి పారవశ్యం నెలకొన్నది.ఈ మహా పడిపూజ కార్యక్రమానికి చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ , భక్తులకు సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్,నాయకులు మోగదాల రమేష్ గౌడ్, పబ్బు శ్రీకాంత్, మలిగే మల్లేశం, గోశిక వినయ్,



సన్నిధానం స్వాములు, అధిక సంఖ్యలో మాలదారులు, భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన ముఖ్య అతిథులను మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మసనం శ్రీను సంగీత దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 02

చౌటుప్పల్ మండల కేంద్రంలోని మంగళవారం రోజున కంచరకుంట్ల వెంకట్ రెడ్డి గురుస్వామి 27వ శబరి యాత్ర మరియు 65వ పుట్టినరోజు సందర్బంగా బొబ్బిళ్ల మురళి గురుస్వామి కరకామాలంలచే ఘనంగా అయ్యప్ప మహా పడిపూజా చేసినారు.అన్నప్రసాద వితరణ ఈ రోజు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి-రమాదేవి దంపతులు చేసినారు.హరిహర పుత్రుడు అయ్యప్ప మహా పడిపూజ కు ముఖ్య అతిధులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,జిల్లా మత్స్య పార్రామిక చైర్మన్ పాశం సంజయ్ బాబు, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వీ నరసింహ గౌడ్ మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, పాల్గొని మాట్లాడుతూ మన చౌటుప్పల ప్రాంతంలో ఇంత పెద్ద అయ్యప్ప దేవాలయం నిర్మించుకోవడం మన ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యమే ఈ సంవత్సరం కంచర కుంట్ల వెంకట్ రెడ్డి గురుస్వామి 27వ శబరి యాత్ర చేస్తున్నడు అంటే అయ్యప్ప స్వామి మహిమ వల్లనే మన ప్రాంత ప్రజలు అయ్యప్ప స్వామి దయవల్ల అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి,ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు,అంతటి రాముగౌడ్,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,ఉస్కాగుల నాగరాజు గౌడ్,బోరేం రాజశేఖర్ రెడ్డి, బొడిగె



బాలకృష్ణ గౌడ్,తిరందాస్ జగన్నాథం,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,దేప అనిల్,దొర్నాల పాండు,గుండెబోయిన అంజయ్య,పెంబర్ల గణేష్, పల్సం రాజేష్ గౌడ్,బద్దం మధుసూదన్ రెడ్డి,బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,బాలాగోని మల్లేశం గౌడ్, రాము, లక్ష్మణ్,దొడ్డి అఖిల్, జిట్ట శివకృష్ణ,ఇమ్మడి ఈశ్వర్,మంద విజయ్ రెడ్డి, ఎస్ ఆర్ సి తెజేశ్వర్,ఉప్పు దుర్గసాయి చెరుకుపల్లి కౌశిక్ రెడ్డి, జోగేరందర్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి.... ఎంఎల్సీ సురభి వాణి దేవి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 2.... వంగర గ్రామంలో నెలకొల్పిన డా.రంగారావు స్మారక బాలికల గురుకుల పాఠశాల మహోన్నతమైన ఆశయం కొరకు నెలకొల్పిన విద్యా సంస్థ అని "భారతరత్న" మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నరసింహారావు కూతురు ఎంఎల్సీ సురభి వాణిదేవి తెలిపారు. వంగర పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం డా.రంగారావు స్మారక ఆశ్రమ పాఠశాలను సందర్శించి పదోతరగతి ఇంటర్ విద్యార్థులతో ముచ్చటించారు.తల్లిదండ్రులకు దూరంగా చిన్ననాటి నుండే ఆశ్రమ విద్యను పొందే అవకాశం లభిస్తుందని ఈ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి వంగర పేరు నిలపాలని కోరారు..దేశంలో అనేక రంగాలలో మహిళలు స్వశక్తితో రాణిస్తున్నారని దీనకి ముఖ్య కారణంగా మహిళల్లో వుండే ఆత్మవిశ్వాసం అని అభిప్రాయపడ్డారు.ఏ సమస్యనైనా ముందు స్నేహితుల చర్చించడం, తల్లిదండ్రులతో పాలుపంచుకోవటం,ఉపాధ్యాయుల సహాయంతో అధిగమించేందుకు చొరవ చూపాలని,చిన్న విషయాలకు ఒత్తిడికి గురికాకుండా వుండాలని వుండాలని కోరారు. పి.వి.నరసింహారావు, డా.పి.వి.రంగారావు తమకు ఎన్ని సమస్యలు వున్నా సమయోచిత బుద్ధిని ప్రదర్శించి మహోన్నతమైన వ్యక్తులుగా నిలిచారాని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.డా.రంగారావు గురుకులు పాఠశాలలలో ఇంటర్ స్థాయిలో అత్యధిక మార్కులు పొందిన బాలికలకు తమ యాజమాన్యంలోని సురభి ఎడ్యుకేషనల్ సంస్థలో ఫైన్ ఆర్ట్స్,ఆర్కిటెక్చర్, ఫార్మసి కళాశాలలో అవకాశం యిస్తామని హామి ఇచ్చారు.పి.వి.కుమారుడు పి.వి.గ్లోబల్ పౌండేషన్ అధ్యక్షులు పి.వి.ప్రభాకర్ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత విద్య అందాలనే సంకల్పంతో పి.వి.ముఖ్యమంత్రిగా వున్న సమయంలో సర్వేల్ (నల్గొండ) జిల్లాలో మొట్టమొదటి ఆశ్రమ పాఠశాల ప్రారంభించారని తద్వార అనేక పాఠశాలల ఏర్పాటుకు అవకాశం ఏర్పడం ద్వారా నాటి తరం నుండి నేటికిని అనేక మంది ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులురాష్ట్రంలో కాక దేశంలో వివిధ హోదాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు.వంగర ఆశ్రమ పాఠశాలకు తమ సోదరులు రంగా రావు పాఠశాల ఏర్పాటు మొదలుకొ శాశ్వత భవనాల నిర్మాణం కొరకు స్వంత భూమిని అందచేసిన ఘనత డా.పి.వి.రంగారావుదే అనే సంగతి గుర్తు చేశారు.సుదీర్ఘ చరిత్ర గల వంగర ఆశ్రమ పాఠశాల పేరును నిలిపేదిశగా విద్యార్థులు చొరవ చూపాలని, మానసిక ఒత్తిడి జయించడానకి ధ్యానం ముఖ్యమైన మార్గం దాన్ని ఆచరణలోని తీసుకోవాలని కోరారు.ఆశ్రమ పాఠశాలలో సమస్యలపై



యాజమాన్యం విన్నపం చేయగా వాటి పరిష్కారం కొరకు చొరచూపేందుకు పి.వి.ప్రభాకర్ రావు హామి యిచ్చారు.తక్షణ అవసరాలకు గాను సైన్స్ లాబ్ కు అవసరమయ్యే టేబుల్స్ అందించానికి పి.వి.ప్రభాకర్ హామియిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ ఎన్ని సమస్యలున్నా ధైర్యం అనే ఆయుధంతో ముందుకు వెళ్లాలన్నారు.అధైర్యం వల్ల ఏ కార్యం సాధించలేమని తెలిపారు.సమస్యలు యితరులతో పంచకోవాలి దాని వల్ల ఒత్తిడికి దూరమవుతామని తెలిపారు.పి.వి.శరత్ బాబు మాట్లాడుతూ వంగర గ్రామానికి మంచి చరిత్ర వుంది దాన్ని కాపాడే దిశగా విద్యార్థులు క్రుషి చేయాలని కోరారు.ప్రిన్సిపాల్ అప్రజ్ సుల్తానా తల్లిదండ్రులకు దూరంగా వుండి యాజమాన్యంపై నమ్మకంతో పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయురాలు భార్గవి సిబ్బంది పాల్గొన్నారు.

# బైకు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్....

## 13 బైకులను స్వాధీనం చేసుకున్న మాదాపూర్ పోలీసులు....



మాదాపూర్ వార్త మిర్రర్ :

మేస్త్రి పని చేస్తున్న ముద్దమయిన కురుమయ్య అనే వ్యక్తి వచ్చే ఆదాయం సరిపోక, జల్సాలకు అలవాటు పడి తరుచుగా దొంగతనాలకు అలవాటు పడిన ముద్దమయిన కురుమయ్య అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఏసిపి శ్రీధర్ , మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్,డీ.ఐ. విజయ్ కుమార్ ల తో పాటు పలువురు సిబ్బందితో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లికి చెందిన ముద్దమయిన కురుమయ్య (37) ను ఈ నెల 2వ తేదీన మాదాపూర్ లో నీ వై ఎస్ ఆర్,అయ్యప్ప సొసైటీలో మాదాపూర్ పోలీసులు సాధారణ తనిఖీలు చేస్తుండగా కురుమయ్య అనుమానాస్పదంగా కనిపించడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు పట్టుబడిన వ్యక్తిని విచారించగా అతను ఇప్పటి వరకు 13ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు



అంగీకరించాడు. నిందితుడు ప్రధానంగా హ్యాండిల్ లాక్ చేయని ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేస్తూ, వాహనాలను దొంగిలించేవాడు. గతంలో కెపిహెచ్బి పోలీస్ స్టేషన్లో 1 కేసు, కూకట్పల్లి పోలీస్ స్టేషన్లో 1 కేసు, నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్లో1 కేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.దీంతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నిందితుడి వద్ద రూ.5.50ల విలువైన 13 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాలను నిర్ణీత ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలని పోలీసులు సూచించారు. పార్క్ చేసిన చోట వాహనాలకు తాళాలు తప్పని సరి వేయాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో సీసీ టీవి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు తెలిపారు . అనంతరం ఏసిపి శ్రీధర్ మాదాపూర్ డీ.ఐ. విజయ్ కుమార్ తో పాటు ఎస్ఎచ్ఓ కృష్ణ మోహనన్ ను అభినందిస్తూ వారికి తగిన రివార్డులు అందిస్తామని తెలిపారు.

## పొలాసలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 2

జగిత్యాల పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున పొలాస గ్రామం స్థానిక రైతు సంఘం నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం రేకుర్తి హాస్పిటల్ కరీంనగర్ వారు సంయుక్తంగా నిర్వహించగా పొలాస, పరిసర గ్రామాల నుంచి 88 మంది హాజరు కాగా డాక్టర్ వారిని పరీక్షించి 43 మంది ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి వారిని ఉచిత రవాణా ద్వారా రేకుర్తి హాస్పిటల్ కు పంపడం జరిగింది.... ఆపరేషన్ రేపు ఉదయం నిర్వహించి మరుసటి రోజున పొలాస గ్రామం నందు చేర్చగలమని తెలుపారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ల శంకర్, ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల్ల శ్రీహరి, డీసీ తాటిపాముల వినోద్ కుమార్, చార్టెర్ ప్రెసిడెంట్ శ్రీరాములు సుదర్శన్ లయన్ సభ్యులు చిలుక రాజన్న, మానపురి శ్రీనివాస్, పొన్నగంటి సతీష్,



కే మధుకర్, మేళ్ళ గంగరాజం ఎడ్ల రవి (మెడికల్), జయరాం సురేష్లి మరియు గ్రామ యువజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.....

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుందాం.!

## తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవాన్ని చాటుకుందాం – టిడిపి మండల అధ్యక్షులు సుబ్బారావు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండలంలో ని అన్ని వర్గాల ప్రజలతో మమేకం కావడంతో పాటు మండలంలోని మౌలిక సమస్యలపై నిరంతర టిడిపి నుంచి పోరాటం చేస్తూనే ఉన్నాము, నారాయణపూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడ్డ తెలుగుదేశం పార్టీ నుంచి సర్పంచ్ గా పోటీ చేస్తున్న కార్యకర్తలను గెలిపించు కోవడానికి కృషి చేద్దాం. తెలుగుదేశం మండల శాఖ అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు పీలుపు, గత ప్రభుత్వ వైఫల్యాలను,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో విఫలమైందని అన్నారు, నేటి సర్పంచి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించుకొని, తెలుగుదేశం పార్టీని పూర్వ వైభవానికి తీసుకెళ్లాలని తెలిపారు



## గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుడు చల్లగుల్ల వినయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్ వద్ద ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.మానవ సేవయే మాధవ సేవ" అనే మహోన్నత స్ఫూర్తితో ఈ కార్యక్రమం ద్వారా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అనాథ పిల్లలకు భోజన వితరణ అందించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంపిణీ చేయడం ద్వారా వినయ్ పుట్టినరోజు వేడుకను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అనాథల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఇంతకుముందు కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భాలను సేవా కార్యక్రమాలుగా మార్చి, పేదలకు ఉచిత అన్నదాన సేవను అందిస్తున్నామని పేర్కొన్నారు.మానవతా విలువలను విస్తరించడం ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యమని,అలాగే యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక మందికి ఉచిత సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతున్నామని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో ఉదయ్ కిరణ్, వంశీ, గొకినేపల్లి రమేష్, వినోద్, కామినేని వాసు, సతీష్, సాయి నిఖిల్, వినయ్, భార్గవ్ తదితర సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## కిష్టంపేటలో 6వ వార్డు మెంబర్ గా నామినేషన్ వేసిన తిరుమల శంకర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండల%శీ% కిష్టంపేట లో రెండవ విడత గ్రామ పంచాయతీల నామినేషన్ సందర్భంగా ఆరవ వార్డు మెంబర్ అభ్యర్థి గా వార్త మిర్రర్ రిపోర్టర్ తిరుమల శంకర్ మిత్రులతో కలిసి నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామము లోని మద్దతుదారులు, మిత్రులు వార్డ్ సభ్యునిగా విజయం సాదించాలి అని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకి ఉచితంగా డిక్షనరీల పంపిణీ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ శేరిలింగంపల్లి వారి ఆధ్వర్యంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి.బాబురావు సహకారంతో విద్యార్థులకు ఉచిత డిక్షనరీల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని డిక్షనరీలు పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్, లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ కింగ్స్ ప్రెసిడెంట్ రాగం నాగేందర్ యాదవ్, లయన్స్ క్లబ్ 320డి గవర్నర్ అమర్ నాథ్ రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. విద్య అనేది సామాజిక స్థిరత్వాన్ని ప్రోత్సహించే ఒక శక్తివంతమైన మార్గమని ఉన్నత విద్యతో దేశాభివృద్ధికి తోడ్పడవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, వారి భవిష్యత్తుకు తోడ్పడటానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అందులో భాగంగా ఉపాధ్యాయుల కోరిక మేరకు తక్షణమే రూ. 1లక్ష రూపాయలతో సీసీ కెమెరాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి ఇంకా ఏవైనా పనులు కానీ సమస్యలు కానీ ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ శేరిలింగంపల్లి లయన్స్ క్లబ్ 320డి గవర్నర్ అమర్ నాథ్ రావు, విజయలక్ష్మి, ప్రవీణ్, డి లక్ష్మినారాయణ గౌడ్, అశోక్ గౌడ్, జనార్దన్ రెడ్డి, సుధీర్, నర్సింలు, కరుణాకర్, రీజియన్ ఛైర్మెన్ రమణ, రంగారెడ్డి పి ఆర్ టి యు అధ్యక్షులు మహేందర్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, ఉదయకుమారి, కర్ణ, లక్ష్మి, వీరేశం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి బిఆర్ఎస్ నేత జనగాం పాండు తుర్కాపురం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్

**జనగాం పాండుకు మద్దతుగా తండోపతండాలుగా కదిలిన తుర్కపురం గ్రామ ప్రజలు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తుక్కపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జనగాం పాండు అనాజిపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ఎన్నికల క్లస్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.జనగాం పాండు కు మద్దతు తెలుపుతూ తుక్కపురం గ్రామం నుండి అనాజిపురం ఎన్నికల క్లస్టర్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా మరియు మహిళలు ఆటోల్లో వచ్చి నామినేషన్ దాఖలు సమర్పించారు.తుక్కా పురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి జనగాం పాండు మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్, యదాద్రి భువనగిరి జిల్లా యాదవ్ సంఘము అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ నల్లమాస శారదా, సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ రెడ్డి, పడమటి జైపాల్ రెడ్డి, గూడూరు బాల్ రెడ్డి, జక్కడి శేఖర్ రెడ్డి, కొల్లోజు వెంకటేష్ చారి, జనగాం మహేష్, రత్నాపురం పురుషోత్తం,వార్డ్ మెంబర్స్ అభ్యర్థి జనగాం ఇంద్రారమ్మ, రత్నాపురం శ్రీకాంత్ జనగాం మహేష్ రాసాల క్రాంతి యాదవ్ రాసాల లింగస్వామి యాదవ్ రాసాల క్రాంతి యాదవ్ వల్లపు సతీష్ యాదవ్ ముంత కృష్ణవేణి దొమ్మటి భాగ్యలక్ష్మి ఎల్లకొండ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత నామినేషన్ల స్వీకరణ నేటితో ముగింపు**

**-నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 2జగిత్యాల జిల్లాలో 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 2 తో ముగియనున్న నేపథ్యంలో రాయికల్ మండలం వడ్డె లింగపూర్, కొత్తపేట, అల్లీపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల పత్రాలు ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. డిసెంబర్ 3 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. రెండవ విడతలో 7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276 వార్డుల్లో డిసెంబర్ 14 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్, ఎంపీఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గృహ సముదాయాల మధ్యన పర్మనెంట్ రూము

**పర్మిట్ రూమ్ ఏర్పాటు చేయవద్దని మహిళలు నిరసన**

**గృహ సముదాయాల మధ్య బెల్టు షాపులు**

**జిమ్,చర్చి గురుకుల పాఠశాల ఫంక్షన్ హాల్ సమీపాన పర్మిట్ రూమ్**

**జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ శాఖ,మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులకు ఫిర్యాదు**






దేవరకొండ డిసెంబర్ 02 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధి డిండి రోడ్లో ఇటీవల శ్రీహన్సీ వైన్స్ ఏర్పాటు చేశారు. దీని వెంట పర్మెంటు రూము ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తుండగా శ్రీ సాయి కాలనీ మహిళలు మంగళవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసి దొడ్డి జగతయ్య మాట్లాడుతూ గృహ సముదాయాల సమీపాన వైన్ షాప్ పర్మనెంట్ రూము ఏర్పాటు చేయడం తగదని అన్నారు.ఈ ప్రాంతం గుండా వెళ్లేటువంటి మహిళలకు భద్రత లేకుండా పోతుందని నివాస గృహాలతో పాటు జిమ్,చర్చి గురుకుల పాఠశాల ఫంక్షన్ హాల్ లో ఉన్నాయని పర్మనెంట్ రూమును ఏర్పాటు చేయవద్దని జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ శాఖ,మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులకు నలగొండ జిల్లా అధికారులకు సైతం ఫిర్యాదులు చేశామని అయినా హుటాహుటిగా నిర్మాణం చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఇక్కడ ఏర్పాటు చేయడం మానుకోవాలని జిల్లా అధికారులు పర్మనెంట్ రూమును ఏర్పాటు చేయకుండా చూడాలని వారు కోరారు. లేనియెడల తాము నిరంతరం దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

# లూటీ కాదు, డ్యూటీ చేసేటోడు సర్పంచ్

**సోషల్? మీడియాలో పేలుతున్న డైలాగులు**

**పల్లెపోరు వేళ డైలాగ్‌లు,**

**పాటలతో చైతన్య కార్యక్రమాలు -**

**సమర్థుడిని సర్పంచ్?గా ఎన్నుకోవాలని ప్రచారం**

**సోషల్? మీడియాలో ఆసక్తికరమైన డైలాగులు**




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 2రాష్ట్రంలో రెండవ విడత సర్పంచి ఎన్నికల పోరుకు సంబంధించి నామినేషన్ల దాఖలు ప్రక్రియ మంగళవారం తో పూర్తయింది. ఓటర్లను ప్రసన్నం చేసుకుని, సర్పంచి పీఠాన్ని దక్కించుకోవడానికి అభ్యర్థులు అనేక రకాల పావులు కదుపుతున్నారు. మరోవైపు ప్రలోభాలకు లొంగకుండా గ్రామాలను అభివృద్ధి చేసే సమర్థులనే ప్రథమ పౌరుడిగా ఎన్నుకోవాలంటూ చదువుకున్న యువకులు సోషల్? మీడియాలో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. అయితే గత గ్రామ పంచాయతీ ఎన్నికలకు భిన్నంగా ఈసారి డిజిటల్ వేదికగా సామాజిక మాధ్యమాల్లో ఓటరుపై చైతన్య పాటలు, రీల్స్, షార్ట్స్, డిజిటల్ కార్డ్స్ విపరీతంగా పోటెత్తుతున్నాయి. దానికి సంబంధించిన కొన్ని డైలాగులు కూడా రాస్తున్నారు.''క్వార్టర్ బాటిల్ ఇచ్చేవాడిని కాదు – లేనోడి ఇంట్లో కరెంట్ మీటర్ పెట్టేవాన్ని ఎన్నుకోండి' ఊరిని లూటీ చేసేటోడు కాదు – ఊరికోసం డ్యూటీ చేసేటోడు సర్పంచి కావాలె''''ఊళ్లో డామినేట్ చేసే వాళ్ల టచ్‌లో ఉండేవాడు కాదు – ఊరి జనాలకు టచ్‌లో ఉండేవాడే సర్పంచి అంటే''గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వేదికగా పేలుతున్న డైలాగ్‌లలో కొన్ని ఇవి..సోషల్ ?మీడియాలో పోస్టులు, రీల్స్ : ఉత్తమ గ్రామ పాలకులను ఎన్నుకోవాలంటూ కొందరు ఏకంగా పాటలు రాసి పాడుతున్నారు. ఒక్కసారి మోసపోతే వచ్చే ఐదేళ్లు తీవ్రంగా కష్టాలు అనుభవిస్తామంటూ మరికొందరు రీల్స్, షార్ట్స్ తీస్తున్నారు. మంచి నేతను, చదువుకున్న వ్యక్తిని ఎన్నుకోవాలంటూ ఇంకొందరు బ్యాక్‌గ్రౌండ్ పాటలు, మ్యూజిక్?తో డిజిటల్ కార్డులు రూపొందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. మొత్తానికి యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, షేర్ చాట్ ఇలా సామాజిక మాధ్యమాలన్నీ రోజురోజుకూ ఓటరు చైతన్య కార్యక్రమాలతో హోరెత్తిపోతున్నాయి. ఓటర్లను చైతన్యం చేసే విధంగా పాటలు : 'రామనా చందనాలో వెన్నెలా – ఓటర్లకు వందనాలో వెన్నెలా. ఓట్ల పండుగొస్తుందే వెన్నెలో వెన్నెలా, జాగ్రత్తగా ఉండాలే, వెన్నెలో వెన్నెలా' అంటూ కనుగుల మల్లేశ్ అనే వ్యక్తి రచించి, పాడిన ఓటరు చైతన్య పాట సోషల్? మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతోంది. 'వందనమో వందనము నా తెలంగాణ జనులారా – సర్పంచి ఎన్నికలు వచ్చినవి జనులారా – మేలుకో నా పల్లె జనులారా' అంటూ వెంగళి లింగస్వామి గౌడ్ అనే వ్యక్తి రూపొందించిన మరో పాట ఓటర్లను కొంత ఆలోచింపజేసేలా ఉంది. కావాలి నువ్వు మండేలా : మరికొందరు గతంలో రూపొందించిన పాటలతో ఓటర్లకు డిజిటల్? వేదికలపై అవగాహన కల్పిస్తున్నారు. మెరుగైన పల్లె పాలనకు యువత తప్పకుండా ముందుకు రావాలంటూ హోరెత్తిస్తున్నారు. 'కొత్త చరిత్రనే రాసేలా, కావాలి నువ్వు మండేలా, ప్రతిగుండెలు కదలించేలా, అడుగేసెయ్ ఓ యోధుడిలా, ఖద్దరు బట్టల కరెన్సీ రాజకీయాలనొదిలెయ్యాలే, అవి విముక్తి చేయ పాడిసే పొద్దే యువకులు రాజ్యం ఏలాలే' అంటూ యువకుల్లో ఉత్తేజం నింపేలా రీల్స్, షార్ట్స్ చేస్తున్నారు. వీటితో పాటు ఓటర్లను మరింత చైతన్యం చేసేలా నినాదాలు, డైలాగ్‌లను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.నామినేషన్? ఉప సంహరించుకోండిమరోవైపు పంచాయతీ ఎన్నికల్లో ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్న గ్రామాల్లో బుజ్జగింపుల పర్వం మొదలైంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు నష్టపోకుండా కొంత బలంగా ఉన్నవారిని నామినేషన్ ఉపసంహరించుకోవాలని బతిమిలాడుతున్నారు. మరికొందరేమో మీరు విత్?డ్రా చేసుకుంటే నగదు ఇస్తామని బేరసారాలు సాగిస్తున్నారు. తిరుమల శంకర్

## ఓయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య

## తీవ్ర ది గ్భ్రాంతి కలిగించింది వీసి ప్రొ. కుమార్ మొలుగరం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 2 ...ఓయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య పట్ల ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైనింగ్ ఇంజినీరింగ్ లో రెండో ఏడాది చదువుతున్న హుజురాబాద్ వాసి రెడ్డి విజ్ఞాన్ తేజ్ మరణం ఆయన కుటంబానికి తీరనిలోటు అన్నారు. ఈ మేరకు విద్యార్థి భౌతికకాయానికి గాంధీ ఆసుపత్రిలో నివాళులర్పించారు. విజ్ఞాన్ తల్లిదండ్రులు, బంధువులను ఓదార్చారు. విద్యార్థులు ఎవరూ తమ కుటుంబాలకు కడుపుకోతను మిగల్చవద్దన్న ప్రొఫెసర్ కుమార్... సమస్యలు, సవాళ్లను ఎదిరించాలని అన్నారు. జీవితం అత్యంత విలువైనదని, క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయానికి రావద్దని విద్యార్థులకు హితవు పలికారు. మానసికంగా ఒత్తిడి ఎదుర్కొంటున్న ఓయూ విద్యార్థులు, ఉద్యోగుల సహాయార్థం సహాయం పేరుతో కౌన్సిలింగ్ కేంద్రం పనిచేస్తుందని.... అవసరమైన వారు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న విజ్ఞాన్ తేజ్ అత్యంత చురుకైన, తెలివన విద్యార్థి అని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి తెలిపారు. పాలిటెక్నిక్ చదవి లేటరల్ ఎంట్రీ ద్వారా ఇంజినీరింగ్ లో చేరిన విషయాన్ని వెల్లడించారు. విజ్ఞాన్ కు సంబంధించి ఎలాంటి అకడమిక్, అటెండెన్స్ సమస్యలు లేవని స్పష్టత ఇచ్చారు. వ్యక్తిగత కారణాలతోనే విద్యార్థి చనిపోయారని ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తుందని అన్నారు. విద్యార్థి ఆత్మహత్యపై స్థానిక పోలీసులు విచారణ జరుపుతున్నారని.... ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు. ఉస్మానియా విద్యార్థులు కేవలం జ్ఞానంలోనే కాకుండా.... దేన్నైనా ఎదురించే మానసిక స్థైర్యం కలిగి ఉండాలని ప్రొఫెసర్ కుమార్ అన్నారు. విజ్ఞాన్ తేజ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం, రిజిస్ట్రార్ ఆచార్య నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెందర్ కుమార్ నాయక్ తో పాటు... ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి. చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య మంగు సహా మైనింగ్ విభాగ అధ్యాపకులు, తోటి విద్యార్థులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రెండో విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ: ఎస్పై జీ. పుండ్లిక్



వార్త మిర్రర్: నవాబ్ పేట్ : డిసెంబర్ 02: రెండో విడత సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని ఎస్పై పుండ్లిక్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ నామినేషన్, పోలింగ్ కేంద్రాలు అక్కడ ఉన్న సౌకర్యాలను మూడు రోజుల నుండి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళి సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ నుంచి పోలింగ్ ఫలితాలు ముగిసేంతవరకు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఓటర్లు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించిన

**యూత్ కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ కుమార్**



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 02( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో అయ్యప్ప దేవాలయం లో అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్ . నా కూతురు జస్విక పుట్టినరోజు సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించాము. ఈ సందర్భంగా అన్న సంతర్పణ దాతలు కిరణ్ కుమార్ మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణ నిర్వహించడం వారి పూర్వ జన్మ సుకృతం అని వారి అదృష్టంగా భావించారు.. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు,శివదీక్ష మాలదారులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో సన్నిధానం గురుస్వామి తదితరులు పాల్గొన్నారు



## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన బొండాడ చైర్మన్ రాఘవేంద్రరావు

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్ 02: నిత్యం వీధులను అద్దంల తీర్చిదిద్దే పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు అన్నారు. బొండాడ గ్రూప్ ఆధ్వర్యంలో కుషాయిగూడ పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను మంగళవారం ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలను అందజేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవి అని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన అన్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బొండాడ గ్రూప్ సీఈఓ రేర్ అడ్మిరల్ శ్రీనివాస్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ సత్యనారాయణ, గురురాజ్, కుమార్ తదితర ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్‌న్యూస్.. తగ్గిన బంగారం, వెండి ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంతుందంటే?

తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా బంగారం, వెండి ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గత వారం రోజులుగా పెరుగుతూ వస్తోన్న బంగారం ధరలు.. నేడు కాస్త తగ్గాయి. నిన్నటి ధరతో పోల్చితే నేడు తులంపై రూ.10లు తగ్గింది. అదే వెండి కేజీ ధరపై రూ.100లు తగ్గింది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా బంగారం, వెండి ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గత వారం రోజులుగా పెరుగుతూ వస్తోన్న బంగారం ధరలు.. నేడు కాస్త తగ్గాయి. నిన్నటి ధరతో పోల్చితే నేడు తులంపై రూ.10లు తగ్గింది. అదే వెండి కేజీ ధరపై రూ.100లు తగ్గింది. ప్రస్తుతం డిసెంబర్ 3న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,29,860 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,19,040 ఉంది. ఇక వెండి ధర కిలోకు రూ.1,87,900 వద్ద కొనసాగుతోంది.ప్రధాన నగరాల్లో బంగారం ధరలు:ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,28,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,17,910 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,29,860 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,19,040 వద్ద ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,29,860 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,19,040